Reg. No. M. 3152.

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4
సంచిక 17

నెల్లూరు - 5-7-35 - శుక్రవారము

సం॥ చందా 4-0-0.

## ప్రజా ప్రభుత్వ పతనము.

## Collapse of Democracy

### నియంతల విజృంభణము : పార్లమెంటుల దౌర్బల్యము.

(ప్రత్యేక విలేఖరి.)

ప్రపంచ పరిణామము అతిచిత్రమైనది. మానవాభ్యుదయము కాలానుసరణముగ, నొకరినొకరు గమనించకయే, ఒకే మార్గమును బట్టుచుండును. వ్యక్తి స్వాతంత్ర్య బీజములనునాటి, మానవ స్వేచ్ఛను సంరక్షించుటకు ప్రాతిపదికలుగ పరిగణింపబడి, సకలదేశములవలన అంగీకారము నొందిన ప్రజాప్రభుత్వ విధానములు తమఅమూల్య సూత్రముల వ్యాప్తి సంపూర్తిగాక ముందే, మానవ చిత్తధోరణియందు విపరీత పరిణామములు గలుగుచుండుట ప్రారంభమైనది. నిరంకుశ ప్రభుత్వతత్వమునుండి విడివడి, స్వేచ్ఛావాయువుల బీల్చుకొనుటకాతురపడు భారత వర్షము తన పోరాటమును సాగించుచునే యున్నది, స్వాతంత్ర్య వాయువుల తనివి దీర్చుకొన్న దేశములు విసుగంది, తిరుగ నూతనమార్గములను బట్టుటయు ప్రారంభమైనది.

పార్లమెంటరీ విధానము దేశాభ్యుదయమునకు లాభదాయకముకాదని పెరూ మొదలు చీనావరకు తీవ్రాందోళనము జరుగుచున్నది. ఈవిధానము మూలమున, అత్యవసరమగు పరిపాలనా రహస్యతత్వము సులభసాధ్యముగాదనియును, యీపద్ధతులవలన దేశాభ్యుదయమునకు లాభములకు మారు నష్టములే కలుగుచున్నవనియు ప్రజావ్యాపమునందనేకు గుతెంమెత్త నారంభించినది. దాని ఫలితముగనే, జాతీయప్రభుత్వములు, నియంతల నిర్మాణములు, సర్వస్వాతంత్ర్య అధ్యక్షస్థాపనములును మొదలెత్తినవి.

నాగరకత గలిగినవనజాలిన దేశములు, అన్నియును ప్రజాప్రభుత్వ విధానమునకు తిలోదకముల నిడినట్లు తేలుచున్నది. అఫ్గనిస్థానమునకు అమనుల్లా రాజు అగుటతోడనే నియంతృప్రకరణము ప్రారంభమయ్యెను. తత్ఫలితముగ బచ్చాసకో హాబిబుల్లాయగుటయు, వాని తర్వాత నాదర్ షా పరిపాలనములోటి నేటినియంతృత్వమే కనబడుచున్నది.

సయాము చరిత్ర గమనింతము. ప్రజాధిపోక్ రాజు రాజ్యభ్రష్టుడగుటతోడనే అచట సైనికనియంతృత్వము నెలకొనినది. పారసీకమునగాని, తురష్కమునగాని, ఈజిప్తునందుగాని, రష్యాలోగాని పార్లమెంటరీ విధానమునకు ప్రోత్సాహము కానరాదు. నామకఃపర్షియాలో రాజుండియు, సైనిక నియంతృపాలనమే జరుగుచున్నది. తుర్కీయందు గ్రాండు నేషనల్ అసెంబ్లీకలదు గాని, అందలి సభ్యత్వము కమాలు పాచ్ఛా శిష్యవర్గమై యుండును. కమాలుమాటమే అచట శాసనము. ఈజిప్తులో జగ్లూల్ పాషా, నాహాస్ పాషాలు పార్లమెంటరీ విధానముకొరకు తమ జీవితములర్పించిరిగాని, నేడు రాజు ఆదరణగల్గిన నస్సీమ్ పాషా నియంతృత్వమే జనాదరణీయమైనది.

ఇక రష్యాలోని సోవియట్టు ప్రభుత్వము విషయము చర్విత చర్వణము. సాంఘిక ఆర్థికనిర్మాణమే తలక్రిందులు కాబడి లోక దృష్టి నరికట్టుచున్నది.

ఇక ఐరోపావంకకు మరలెదము. గడచిన మహాసంగ్రామాంత్యమగు వర్సేల్సు సంధిమూలమున పాశ్చాత్య రాజకీయ దృక్పథము మారినది. నానాజాతి సంఘము పనిచేయుదయ్యెను. దేశీయులందు ఈర్ష్యపెరుగ సాగెను. పాశ్చాత్య నాగరకత తలక్రిందులుగా సాగినది. పార్లమెంట్లు గల్గిన దేశములన్నియును విసుగు చెందసాగినవి. కొన్నింటనియంతలు, కొన్నింట, ప్రతినిధులు, కొన్నింట రాజులు ఏర్పడిరి. పోలెండు, లిథుయే నియా ఈస్తోనియా, హంగేరీ జెకోస్లొవేకియాలు నియంతల వరించిరి. రోమేనియా, బల్గేరియా, జూగోస్లావియా, దేశములు రాజులనే వరించిరి.

ఇటలీదేశము ముసోలినీ నాయకత్వమున విచిత్ర పరిణామమును బొందినది. విక్టర్ ఎమాన్యుయల్ III ప్రభువు ఛాయను, ప్రజాసంస్థలన్నింటికిని సున్నచుట్టి సర్వతంత్ర స్వతంత్రుడయ్యెను.

ఐబీరియన్ ద్వీపకల్పమునకు వస్తము పోర్చుగలు దేశము స్పెయిను దేశములలో కల్లోలములు జరిగినవి. మనోయల్ ప్రభువు సులభముగ పదచ్యుతుడైనను, అల్ఫాన్సోవలన దేశమున పార్టీలు ఏర్పడి తత్ఫలితముగా నతడు దేశమునుండి తరిమివేయబడెను. నేడు కమ్యూనిజముగాని ఫాసిసముగాని, తలయెత్తవలెను ఎద్దయినను ఫలితము నియంతరాజ్యమే.

ఫ్రాన్సు విషయము ప్రత్యేకమైనది. గ్రూపుపద్ధతులు ఎప్పుడును ఫ్రెంచి రాజ్యాంగమునకు ఆయువుపట్లవంటివి. మూడవ ప్రజాయత్త ప్రభుత్వ జీవితమునూవు మేర దూరమున గలదని సూక్ష్మదర్శులు కనుగొనగలరు. బ్రిటిషు సామ్రాజ్యమునుపరికించుడు. పార్లమెంటరీ విధానము భారమైనది. నామకః పార్లమెంటు విధానమని నుడువబడినను, మాగ్డొనాల్డు ఆధిపత్యమున జరుపబడిన జాతీయ ప్రభుత్వ తత్వమేమి? పార్టీ పరిపాలనము క్లిష్ట సమయములలో సాగదనియే గదా. కాన్సర్వేటివు విధానము నేడు బాల్డ్విన్ యాజమాన్యమున యథావిధి నియంతృత్వమైనది. పార్లమెంటువారు ఇండియాకొసగిన సంస్కారముల ధోరణియే, ఇంగ్లీషుప్రభుత్వ దృక్కోణమును తేటతెల్లము చేయుచున్నది. జర్మనీలో వర్సేల్సుసంధి అనంతరము వీ మా ర్ మంత్రివర్గము ఏర్పడినది. దాని ఫలితములు వెంటనే జర్మనీకి మోక్షము నొసగజాలవని తేలినది. దేశీయ ఆర్థిక రాజకీయాభ్యుదయము అడుగంటినది. హిండన్బర్గుగారేదో విధముగా ప్రజాపాలనము గావించుచుండిరి. తత్ఫలితముగ ఐరోపీయ రాజ్యాంగములో జర్మనీ రాజకీయ ఆత్మహత్య గావించుకొన్నది. హిట్లరు ప్రభుత్వమువచ్చినది నియంత రాజ్యము స్థాపితమైనది. జర్మనీ భావిజీవితమంతయు హిట్లరు నెదురుచూచుచున్నది. హిట్లరు ప్రతిభ ముందు ముసోలినీ ఎచటను గానబడుటలేదు.

అమెరికా సంయుక్త రాష్ట్రములు అధ్యక్షుని వశములైనవి. రూజ్వెల్టుగారి పరిపాలనమునకు అప్రతిమాన అవకాశములేర్పడినవి. ప్రపంచార్థిక పతనము అవకాశముల నొసగినది. తనఅధ్యక్ష స్థానమునకు నియంతృత్వమును చేర్చుకొనక తప్పదయ్యెను. విదేశపాలనము నందే గాక అంతరంగిక పరిపాలనమునను నియంతృత్వమును చూపవలసి వచ్చినది.

The Cherished Ambition of every Cinegoer has been satisfied by us at last

WE ARE HERE TO GIVE YOU THE BEST ALWAYS



**Georgeous! Gigantic! Glamorous!**

**WATCH THE DATE!!**

***Will Commence Screening in the month of July 35.***

THE

## New Talkie Picture Palace,

NELLORE.

(The Perfect Talkie Palace of the day)

Proudly presents.

***Mess. Aurora Film Corporation Film.***

# SatiAnasuya

**IN TELUGU**

Beautiful Songs! With perfect Sound!!

***Tungala Chellapati Row.***
S. P. LAKSHMANASWAMI.
M. GoPALA ROW.
N. KRISHNAMA CHARI.

***Miss D. Koti Ratnam***
" D. LEELA KUMARI.
" D. VENKUBAI.
Miss RANGAPUSHPA CHITRA and others.

Sweetest Songs! Sparkling Dialogues! Melodious music! Magnificent Settings!

Dazzling Technicolours!

తేది ఎదురుచూడుడు !! తేది ఎదురుచూడుడు !!

జూలై నెలలో తప్పక ప్రదర్శింపబడును

## ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులోలుకు క్రొత్త హాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషన్ వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

# సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ! కథకు కళలు తెచ్చిన నటులు !!

తుంగల చలపతిరావు
యస్. పి. లక్ష్మణస్వామి
యం. గోపాలరావు.
యన్. కృష్ణమాచారి.

మిస్. డి. కోటిరత్నం
డి. లీలాకుమారి.
డి. వెంకుబాయి.
రంగపుష్ప చిత్ర

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.



నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు !

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము ! హాయిగొల్పు పాటలు ! అమృతబిందువులవంటి మాటలు !

టి. బాబు రావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రయిటరు.

# శ్రీ సింహపురి వ్యాయామమండలి నెల్లూరు.

స్థాపితం 2-6-1931.

—(o)—

నెల్లూరుటవున్ పొగతోటలో నెలకొల్పబడియుండు సింహపురి వ్యాయామమండలియందు 1935 సం॥ జూలై నెల 1 వ తేదీ మొదలు ప్రతిదినమును సాయంకాలము ఘం॥ 6 ల మొదలు ఘం॥ 7ల వరకు యీ క్రింద పేర్కొనబడిన వారివలన శరీర వ్యాయామము పలువిధములుగా ప్రతిశాఖయందు ను సమర్థులును, ప్రవీణులును నగువారిచే నడపబడుచున్నది. శరీర పరిశ్రమయందు అశ్రద్ధ వహించు నేటి విద్యా విధాన కాలమున, విద్యార్థులశరీర శ్రేయోభివృద్ధి విషయాలలో పాఠశాలలును, తల్లిదండ్రులును ఆలోచించ వలసియుండుటచేత, మావ్యాయామ మండలి విద్యార్థులకొరకు ప్రత్యేకశ్రద్ధవహించు చున్నది. కనుక నెల్లూరు యీ అవకాశమును వినియోగించుకొందురు గాక.

| | |
|---|---|
| నేర్పుడువ్యాయామ క్రీడలు<br>వ్యాయామవిధాన సూర్యనమస్కారములు,<br>యోగాసనములు తదితరములు | నేర్పువారలు.<br>బ్రహ్మశ్రీ ఉడాలి సీతారామశాస్త్రులుగారు<br>మ.రా.రా. శ్రీ బి.ఆర్. సుబ్రహ్మణ్యం పంతులుగారు. |
| శారుపనులుశస్త్రాలు | మ. రా. రా. శ్రీ పాటూరు సుబ్బరామయ్యగారు,<br>" కె. యస్. సుందరరాజారావుగారు, యం ఏ. బి. టి. |
| కసరతులు తదితరములు:— | మ॥రా॥రా॥శ్రీ. డాక్టర్. బొమ్మ కేశవులుశెట్టిగారు. |
| లాఠీలు, దండెములు,<br>కాతుబుల్సు వగైరాలు | ప్రొఫసర్ పలడిన్ యస్. సి. శౌరిరాజన్ అయ్యంగారు, బొంబాయి. |

పొగతోట నెల్లూరు,
1—7—35

పాటూరు సుబ్బరామయ్య,
అధ్యక్షుడు.


## ఆఫ్రికాఖండము తెల్లవారికి గిట్టదు.

ఇటీవల బర్నార్డుషాగారు ఆఫ్రికా ఖండమంతా సంచారముగావించి వచ్చిరి. ప్రచారమువలన తెల్లజాతులవారు ఇక మీద ఆఫ్రికాలో చాలాకాలము నిలువ జాలరని షాగారు పల్కిరి. శీతోష్ణస్థితి వారికి పట్టదని అభిప్రాయముగాను. తెల్ల వారి సంతానము ఈదేశములో ప్రబల జాలదని వీరి నమ్మకము. వీరికి ఇచట జీవించుటవలన సంతానము కలుగుట యేలేదు. శ్వేతచర్మమువారికిసూర్యరశ్మి ఎక్కువ తీవ్రముగ నుంటున్నది. వారి చర్మములను నల్లబరుచుకుంటే, అచట నివసించుటకు సాధ్యముగావచ్చునటగాని అభావము శ్వేతజాతులవారికి దుర్భర ముగనుండును. ఈసమస్య ఒక దక్షిణ ఆఫ్రికానేగాక, ఆఫ్రికా ఖండముపకును, పరిసర ద్వీపములన్నింటిని కలవర పెట్టు చున్నది. అంతటితో పోలేదు. జర్మను లకు వలసరాజ్యముల నొసగు ప్రశ్న ఒక సారి వెలువడగానే, దేశీయులు అసంతృప్తిని కనబరచుచున్నారు. అబిసీనియా ముసోలినీపైనవేసినకన్ను అందరను కలవర పెట్టుచున్నది. ఆఫ్రికా ఆఫ్రికావారికే నను సమస్యబయలు దేరుచున్నది. తీవ్రమైన రూపమును ధర్వలో తాల్చునున్న దలచే చిత్రంలేదు.

—

## అరేబియాలో యుద్ధం అయితే!

అరేబియాకు స్వాతంత్ర్యము ప్రసాదించుటకు ముసోలినీ అభయ హస్తం ఇచ్చినాడు. ఈవాగ్దానం వల్ల చిక్కులు ఏర్పడగలవని కొందరు రహస్యంగా గుసగుసలు మొదలుపెట్టినారు. పాలస్తీను దేశము బ్రిటనువారి మ్యాండేటుగావుంది. సిరియా ఫ్రాన్సువారి పెత్తనంలోవుంది. వీరి స్వార్థ చిత్తాలు ఎరుగనివారు లేరు గదా! తిరుగా యుద్ధం ప్రాప్తిస్తే, ఇటలీ, ఫ్రాన్సు, ఇంగ్లాండుల ఏలా స్నేహితంగా వుంటవి?

—

## జర్మనీలోనిర్బంధ ఆయుధ శిక్షణము.

జర్మనీదేశపు రీచ్ బ్యాంకులో ఉద్యోగులంతా సాయుధులుగా వుండవల సినట్లు హుకుములు అమలు అవుతూ వున్నవి. డైరెక్టర్లు, మేనేజర్లు, క్యాషియర్లు, గుమాస్తాలు, బంట్రోతులు, సర్వము ఆయుధములను ఉపయోగించడం నిర్బంధముగా నేర్చుకొంటున్నారు. ఒక నాడు బ్యాంకు కరెన్సీ నోట్లకట్టలతో నిండి వుండిన భూగర్భ గృహాలు, నేడురివాల్వర్లతో నిండింపబడియున్నవి.

—

## చక్రవర్తిగారికి మామిడిపండ్లు.

—

బీహారు ఒరిస్సావ్యవసాయశాఖ తర పున,విద్యాశాఖమంత్రిగారగు గౌ॥అజీజ్ గారు, పాట్నానగరమునందు 6 రకముల మామిడిపండ్లు 75 ని, శ్రీజార్జిసార్వభౌమునికి థామస్‌కుక్ అండ్ సన్ వారి ద్వారా పంపుటకు ఏర్పాటుచేసినారు.

—


## లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

మీ సీల్డ కవరులోని అయిదు ప్రశ్నలకు ఫలితములు కేవీ మహిమచే వ్రాసి సీల్డకవరు సహా పంపుటకు రు 1—5—0. సం॥ ఫలితం నెలలవారీ రు 1—8—0.

శ్రీ సర్వతీ జోతిషాలయం.
చేమాని సోమేశంరామ్మ దేవాలయంవీధి,
కాకినాడ.



## నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

## సిన్హా ప్రభువుగారి ప్రశంస.

లండను,
5 సెప్టెంబరు 1934

ది మేనేజింగు ఏజెంట్లు,
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని (లిమిటెడ్.)
12 మిర్జా రో, కలకత్తా.

అయ్యా,

నాస్వంత జీవిత భీమా పాలసీ నెం నెం 6249 యల్. డి పూర్తికాగానే, వాగ్దానము చేయబడిన మొత్తము అతి త్వరితముగా కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే తీర్మానింపబడినదని తెలుపుటకు మిగుల సంతోషముగా నున్నది. ముఖ్య కాగితములను వారికి పంపినవెంటనే రు 10,000 ల చెక్కు నాకు చేరినది. నాపాలసీ అమలులోనున్న కాలములో కంపెనీవారు నాయెడల కనబరచిన మర్యాదను నేను చాలా మెచ్చుకొను చున్నానని తెల్పుటకు నాకు సంతసముగ నున్నది.

ఇట్లు,
(సం) సిన్హా ఆఫ్ రాయిపూర్

వివరములకు:—

| | |
|---|---|
| సబ్ ఆఫీసు,<br>బెసంటురోడ్డు,<br>బెజవాడ.<br>1011 సుల్తానుబజారు, హైదరాబాదు. | యం. రామారావు,<br>ఆర్గనైజరు,<br>అత్తితోట అగ్రహారం, నెల్లూరు<br>టి. వి. రాఘవయ్య,<br>సెక్రటరి. |

మద్రాసు రాజధాని (స్వదేశి సంస్థానములుచేరి)
334, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు



## ఒక అణాబిళ్ల పంపిన శాంపిల్ ఉచితము!

# ఇండో-బామ్




ఇతర అంజనములు, బామలంవలె మండదు. ఒకసారి వాడినవారు మరల మరల వాడుచు స్నేహితులకు సిఫారసు చేయుచున్నారు. తలనొప్పులు, పార్శ్వపునొప్పులు, వాయువు పోటు నెన్నుపోటు, పంటినొప్పి, జలుబు, దగ్గుమొదలగు బాధలను పోగొట్టును. అన్నివిధములగు నొప్పులకు బాధలకు సిద్ధౌషధము.

ప్రతిచోట్లను ఏజంట్లు కావలెను.

చక్కనిడబ్బిసహా బుడ్డి 1-కి రు 0-3-0. 3 బుడ్లు 1-4-0

పోష్టుఖర్చులు వేరు

నెల్లూరు ఏజంటు:-
పొత్తూరు లక్ష్మయశెట్టి.

కార్నిక్ బ్రదర్స్, గిర్గాం,
బొంబా





## రతి మాత్రలు

—

స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్పుటకివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప రోగిశ్వయుద్ద గ్రహించి ముసలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తి లేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈమహారోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యమును రాయివలెకేసి రమించుటకు ఉల్లాసము కలుగజేయుటలో గవ్వనకై పనికిరావు. చూచెదరేల కార్డువ్రాయుము.

60 మాత్రలు 5-0-0
శాంపిల్కు 30 మాత్రలు రు. 3-0-0.

డాక్టరు
ఎ. సాంబమూర్తి.
చికాకోలు.